క్లుప్తంగా

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

ఆమనగల్లు: అర్హులైన రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. జనవరి 1, 2025 వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు.. దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, బ్యాంక్‌ఖాతా పుస్తకం, ఎన్‌రోల్‌మెంట్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి, ఈ నెల 30లోపు రైతువేదికలలో ఏఈఓలకు దరఖాస్తులు అందించాలని కోరారు.

క్రీడా సామగ్రి పంపిణీ


విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న దాత

మాడ్గుల: ఇర్విన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు దళపతి గౌడ్ శనివారం క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి చీరల పంపిణీ


చీరలు అందజేస్తున్న చైర్‌పర్సన్ స్రవంతి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శానిటేషన్ మహిళా సిబ్బందికి శనివారం చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శానిటేషన్ సిబ్బంది చేసిన కృషి ఫలితంగానే జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు మున్సిపాలిటీకి దక్కిందని పేర్కొన్నారు. పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో 80 మందికి చీరలు పంపిణీ చేశానని చెప్పారు. పాత వారితో సమానంగా కొత్త సిబ్బందికి వేతనాలు పెంచాలని సీడీఎంఏ, కలెక్టర్‌ను ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రసాగర్, కంట్రాక్టర్లు రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి కార్యాలయాలు సిద్ధం


మున్సిపల్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు ముస్తాబయ్యాయి. ఇబ్రహీంపట్నం మున్సిపల్, ఎంపీడీఓ, తహసీల్దార్, ఆర్డీఓ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను మువ్వన్నెల జెండాలు, తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల్లో విద్యార్థులకు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేయనున్నారు. పలు విద్యాసంస్థల్లో సాంస్కృతిక, విశిష్ట సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమాలను చేపట్టనున్నారు.

వ్యాస రచనలో ద్వితీయ స్థానం

మాడ్గుల: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరెట్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో మండల పరిధి ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుతోట స్నేహిత్ జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ మేరకు శనివారం కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం స్నేహిత్‌కు అభినందనలు తెలిపింది.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ 8వ వార్డులో నిర్మించిన నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలత, ఆ వార్డు కౌన్సిలర్ బాకి విలాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శివకుమార్, ఆర్.రాజు, భావన, పద్మ, అనిత పాల్గొన్నారు.

ఓటు మన అస్థిత్వం


ఇబ్రహీంపట్నం: అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ సునితారెడ్డి

'ప్రజాస్వామ్య దేశంలో ఓటు పౌరుడి అస్థిత్వానికి ప్రతీక. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే.. ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన మార్గంలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వజ్రాయుధంతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలి' అని పలువురు అన్నారు.

- అర్హులందరూ ఓటును వినియోగించుకోవాలి
- మంచి నాయకున్ని ఎన్నుకోవాలి: వక్తలు
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కడ్తాల్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని డీటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. మానవహారం చేపట్టి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీటీ ఆదిత్య, ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు అనేది అవసరమని, ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి అస్థిత్వానికి ప్రతీక అని, ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వహీద్, ప్రవీణ్, శ్రీకాంత్, విజయేందర్, రాధిక, హారిక, శ్రీను, వీఓఏలు వనిత, లావణ్య, శైలజ ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి

మంచాల: అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వెంకట ప్రసాద్ అన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుతో.. మంచి నాయకత్వాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, వీఆర్‌ఓలు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఓటు మన వజ్రాయుధమని తహసీల్దార్ సునితారెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలి వద్ద ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వెంకటమ్మ, సూపరింటెండెంట్ ఎల్లంకి జంగయ్యలు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ సిబ్బంది, ఐకేపీ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటు ప్రజాస్వామానికి రక్ష

ఆమనగల్లు: ఓటును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్లేనని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి రాజీవ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి, ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ లలిత, ఎంపీడీఓ మాధురి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఎంఈఓ పాండు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావ్ పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీఓ శ్రీకాంత్, నాయకులు మోహన్‌రెడ్డి, అజీం, అనిల్, రవి పాల్గొన్నారు.


ఆమనగల్లు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కడ్తాల్: విద్యార్థులు, అధికారుల మానవహారం

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నిరు పేదలకు వైద్య చికిత్స భారం కాకూడదని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య చికిత్సలకు రూ.10 లక్షల వరకు అందిస్తుందని తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురికి మంజూరైన రూ.3.5 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం నగరంలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, గోలి సురేందర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకట్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మాడ్గుల: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మండల పరిధి నల్లాచెరువు గ్రామానికి చెందిన యాదమ్మకు రూ.28వేలు, జంగయ్య కుటుంబానికి రూ.13 వేల విలువ గల చెక్కులు మంజూరు కాగా.. నగరంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. అత్యవసర సమయంలో పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నవీన్ గౌడ్, రాములు, శేఖర్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

ఆమనగల్లు: సమష్టి కృషితోనే ప్రగతి సాధ్యమని బీసీ కమిషన్ జాతీయ సభ్యుడు ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్ సుందూరి జాన్సీరాణిలు అన్నారు. పుర పరిధి 12వ వార్డులో రూ.10 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శనివారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని మరోసారి ఆదరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కేకేశ్రీను, మున్సిపల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు తదితరులు

పచ్చని పొలాల్లో గ్రీన్‌ఫీల్డ్ చిచ్చు

- ఉపాధి కోల్పోతున్న గిరిజన రైతులు
- బలవంతంగా భూములు లాక్కుంటే ఊరుకోం
- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి


సాకిబండతండా రైతులతో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల బతుకులను ఆగం చేస్తుందని, పచ్చని పంట పొలాల భూములను బలవంతంగా గుంజుకొని, వారి జీవనోపాధిని దెబ్బతీస్తుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి ఆరోపించారు. ఇలా చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ సర్కార్‌కు పడుతుందని హెచ్చరించారు. రోడ్డు నిర్మాణాన్ని ఉపసంహరించుకోకపోతే రైతులతో కలిసి బీజేపీ ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న సాకిబండతండా రైతులతో శనివారం బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తండా వాసుల అభిప్రాయాలు తీసుకోకుండానే భూ సర్వేలు చేయడం, వాటిని స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఉన్న స్థలాలను గుంజుకుంటే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుభవం లేదని, పరిపాలన చేయడం రాదని విమర్శించారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు గ్రీన్‌పీల్డ్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఏముందని, ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్‌సిటీ వరకు రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఇచ్చే పరిహారం నామమాత్రంగా ఉందని, రూ.కోటికి పైగా విలువచేసే భూములకు ఎకరాకు రూ.5,6 లక్షలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. లేకపోతే రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, బీజేపీ ఆమనగల్లు, కడ్తాల్ మండలాల అధ్యక్షులు కేకేశ్రీనివాస్, మహేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు నర్సింహ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

కడ్తాల్: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు అధ్యక్షతన పాలకమండలి సభ్యులు, భక్తులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, గ్రామస్తులు హన్మానాయక్, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, జగత్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే మోదీ లక్ష్యం

మంచాల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు మరువ లేనివని బీజేపీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ పాలన కొనసాగుతుందని తెలిపారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను భావితరాలు తెలుసుకోవాలని, ఆయన బాటలో పయనించాలని విద్యార్థులకు సూచించారు. దేశ భక్తిని పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షుడు బండి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైపాల్

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వం కపటనాటకం ఆడుతుందని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, కృష్ణయ్యయాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ ఉన్నారు.

అభివృద్ధికి అడ్డంకులు తగదు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రవాణా వ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఔటర్‌రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డులను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించేందుకు నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగానే కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో ఇటీవల సర్వే చేసిందని పేర్కొన్నారు. దీనిని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి.. వ్యతిరేకించడం, సీఎం రేవంత్, ఎమ్మెల్యే కసిరెడ్డిని విమర్శించడం భావ్యం కాదని హితవు పలికారు. ప్రాంత అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు రామకృష్ణ, లక్ష్మయ్య, బోసురవి, రాజేశ్, భరత్, రాంచందర్, జహంగీర్‌అలీ, జహంగీర్‌బాబా, ఇమ్రాన్‌బాబా, యాదయ్య గౌడ్ ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆదిబట్ల దశదిశ మారుతుంది


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి

మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయంతో మున్సిపాలిటీ దశదిశ మారుతోందని చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా.. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూ.15 కోట్ల పనులకు తీర్మానం పెట్టగా.. పాలకవర్గం ఆమోదించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆరు నెలల్లో రూ.60 కోట్ల అభివృద్ధి చేసి చూపించామన్నారు. ప్రజలు, అధికారులు, పాలకవర్గం ఆమోదంతో పనులు చేశామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. చివరి రోజు శనివారం మున్సిపాలిటీ 15 వార్డుల్లో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భూగర్భ డ్రైనేజీలు, సీసీరోడ్లు, తాగునీటి వసతి కోసం నిధులు కేటాయించారు.

ఘనంగా వీడ్కోలు..

పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా.. చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు మహేందర్, శ్రీనివాస్, అర్చన, మౌనిక, కృష్ణరాజు, నారని మౌనిక, కంతి సంధ్య, హరిదాసుగౌడ్, కోల నగేష్, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్, రేణుక, షఫీ ఉన్నీసాలను కమిషనర్ బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ చైర్మన్ సరస్వతిలతో పాటు మేనేజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం అంటే పుస్తకం కాదు

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్


సభలో మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు

మీర్‌పేట: రాజ్యాంగం అంటే పుస్తకం కాదని, సమాజ హక్కులకు దశా దిశ అని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ అన్నారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మీర్‌పేట జిల్లెలగూడలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమానికి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగం ఘన చరిత్ర, విశిష్టతను ప్రజలకు తెలియజేసేందుకు సంవిధాన్ గౌరవ అభియాన్ ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. దేశానికి బాబా సాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన గొప్ప కానుక రాజ్యాంగం అని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలుమార్లు ఖూనీ చేసిందని ఆరోపించారు.

వేణుగోపాలస్వామి ఉత్సవాలకు వేళాయె

- 1 నుంచి 6వరకు బ్రహ్మోత్సవాలు
- 4న స్వామివారి కల్యాణం



మఖ్తా మాధారం వేణుగోపాల స్వామి ఆలయం (ఇన్‌సెట్లో) దేవతా మూర్తులు

కడ్తాల్: భక్తుల కొంగుబంగారమైన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలం పరిధి మఖ్తా మాధారం గ్రామంలో కొలువైన స్వామివారి ఆలయం ఉత్సవాలకు ముస్తాబవుతోంది. విద్యుత్ దీపాలు, సప్తవర్ణాలతో శోభాయమానంగా రూపుదిద్దుకుంటోంది. ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల వివరాలను ఆలయ అనువంశిక అర్చక ధర్మకర్త తిరుమల వింజమూరు రామానుజాచార్యులు వివరించారు. 1వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, స్వస్తి వాచనం, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణం. 2న నిత్యవిధి, ఆదివాస హోమం, ధ్వజారోహణం, బేరిపూజ దేవతాహ్వానం, పల్లకీ సేవ. 3న నిత్య విధి, హోమం అభిషేకం, గరుడవాహన సేవ, మోహినిసేవ. 4న శ్రీవారి కల్యాణోత్సవం, చంద్రప్రభసేవ, రథోత్సవం, అన్నదాన కార్యక్రమం. 5న నిత్యవిధి, అభిషేకం, హోమం, శ్రీవారి అశ్వవాహన సేవ. 6న నిత్యవిధి, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజారోహణం, పుష్పయాగం, సప్తవరణ తదితర సేవలతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఆలయానికి మార్గం..

ఏటా జరిగే ఉత్సవాలకు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. హైదరాబాద్ నుంచి వచ్చే వారు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి 44 కిలో మీటర్ల దూరంలో ఉన్న కడ్తాల్‌కు చేరుకోవాలి. అక్కడి నుంచి షాద్‌నగర్ వెళ్లే రోడ్డుపై కడ్తాల్ నుంచి 7 కిలో మీటర్ల దూరాన ఉన్న వేణుగోపాల స్వామి ఆలయానికి చేరుకోవచ్చు. నగరం నుంచి శ్రీశైలం రూట్లో ప్రతి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంది.

క్లుప్తంగా

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

ఆమనగల్లు: అర్హులైన రైతులు రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. జనవరి 1, 2025 వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు.. దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, బ్యాంక్‌ఖాతా పుస్తకం, ఎన్‌రోల్‌మెంట్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి, ఈ నెల 30లోపు రైతువేదికలలో ఏఈఓలకు దరఖాస్తులు అందించాలని కోరారు.

క్రీడా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న దాత

మాడ్గుల: ఇర్విన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు దళపతి గౌడ్ శనివారం క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి చీరల పంపిణీ


చీరలు అందజేస్తున్న చైర్‌పర్సన్ స్రవంతి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శానిటేషన్ మహిళా సిబ్బందికి శనివారం చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శానిటేషన్ సిబ్బంది చేసిన కృషి ఫలితంగానే జాతీయ స్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు మున్సిపాలిటీకి దక్కిందని పేర్కొన్నారు. పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో 80 మందికి చీరలు పంపిణీ చేశానని చెప్పారు. పాత వారితో సమానంగా కొత్త సిబ్బందికి వేతనాలు పెంచాలని సీడీఎంఏ, కలెక్టర్‌ను ఈ సందర్భంగా ఆమె కోరారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రసాగర్, కంట్రాక్టర్లు రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవానికి కార్యాలయాలు సిద్ధం



మున్సిపల్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు ముస్తాబయ్యాయి. ఇబ్రహీంపట్నం మున్సిపల్, ఎంపీడీఓ, తహసీల్దార్, ఆర్డీఓ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను మువ్వన్నెల జెండాలు, తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల్లో విద్యార్థులకు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం బహుమతులు అందజేయనున్నారు. పలు విద్యాసంస్థల్లో సాంస్కృతిక, విశిష్ట సేవలు అందించిన వారికి సన్మాన కార్యక్రమాలను చేపట్టనున్నారు.

వ్యాస రచనలో ద్వితీయ స్థానం

మాడ్గుల: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో మండల పరిధి ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుతోట స్నేహిత్ జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచాడు. ఈ మేరకు శనివారం కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం స్నేహిత్‌కు అభినందనలు తెలిపింది.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం



తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ 8వ వార్డులో నిర్మించిన నూతన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలత, ఆ వార్డు కౌన్సిలర్ బాకీ విలాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శివకుమార్, ఆర్.రాజు, భావన, పద్మ, అనిత పాల్గొన్నారు.

ఓటు మన అస్థిత్వం


ఇబ్రహీంపట్నం: అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ సునితారెడ్డి

'ప్రజాస్వామ్య దేశంలో ఓటు పౌరుడి అస్థిత్వానికి ప్రతీక. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే.. ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన మార్గంలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వజ్రాయుధంతో మంచి నాయకున్ని ఎన్నుకోవాలి' అని పలువురు అన్నారు.

- అర్హులందరూ ఓటును వినియోగించుకోవాలి
- మంచి నాయకున్ని ఎన్నుకోవాలి: వక్తలు
- ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

కడ్తాల్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్య అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని డీటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. మానవహారం చేపట్టి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీటీ ఆదిత్య, ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు అనేది అవసరమని, ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి అస్థిత్వానికి ప్రతీక అని, ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వహీద్, ప్రవీణ్, శ్రీకాంత్, విజయేందర్, రాధిక, హారిక, శ్రీను, వీఓఏలు వనిత, లావణ్య, శైలజ ఉన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయాలి

మంచాల: అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వెంకట ప్రసాద్ అన్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుతో.. మంచి నాయకత్వాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, వీఆర్‌ఓలు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: ఓటు మన వజ్రాయుధమని తహసీల్దార్ సునితారెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ కూడలి వద్ద ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వెంకటమ్మ, సూపరింటెండెంట్ ఎల్లంకి జంగయ్యలు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ సిబ్బంది, ఐకేపీ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటు ప్రజాస్వామానికి రక్ష

ఆమనగల్లు: ఓటును వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్లేనని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనునాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి రాజీవ్ కూడలిలో మానవహారంగా ఏర్పడి, ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ లలిత, ఎంపీడీఓ మాధురి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, ఎంఈఓ పాండు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావ్ పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీఓ శ్రీకాంత్, నాయకులు మోహన్‌రెడ్డి, అజీం, అనిల్, రవి పాల్గొన్నారు.


ఆమనగల్లు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


కడ్తాల్: విద్యార్థులు, అధికారుల మానవహారం

ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం


సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నిరు పేదలకు వైద్య చికిత్స భారం కాకూడదని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య చికిత్సలకు రూ.10 లక్షల వరకు అందిస్తుందని తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు చెందిన పలువురికి మంజూరైన రూ.3.5 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం నగరంలోని ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, గోలి సురేందర్‌రెడ్డి, పెరుమాళ్ల వెంకట్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మాడ్గుల: సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మండల పరిధి నల్లాచెరువు గ్రామానికి చెందిన యాదమ్మకు రూ.28వేలు, జంగయ్య కుటుంబానికి రూ.13 వేల విలువ గల చెక్కులు మంజూరు కాగా.. నగరంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని చెప్పారు. అత్యవసర సమయంలో పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నవీన్ గౌడ్, రాములు, శేఖర్, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు తదితరులు

ఆమనగల్లు: సమష్టి కృషితోనే ప్రగతి సాధ్యమని బీసీ కమిషన్ జాతీయ సభ్యుడు ఆచారి, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్ సుందూరి జాన్సీరాణిలు అన్నారు. పుర పరిధి 12వ వార్డులో రూ.10 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శనివారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఆమనగల్లు మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని మరోసారి ఆదరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కేకేశ్రీను, మున్సిపల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని పొలాల్లో గ్రీన్‌ఫీల్డ్ చిచ్చు

- ఉపాధి కోల్పోతున్న గిరిజన రైతులు
- బలవంతంగా భూములు లాక్కుంటే ఊరుకోం
- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి


సాకిబండతండా రైతులతో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతుల బతుకులను ఆగం చేస్తుందని, పచ్చని పంట పొలాల భూములను బలవంతంగా గుంజుకొని, వారి జీవనోపాధిని దెబ్బతీస్తుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి ఆరోపించారు. ఇలా చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ సర్కార్‌కు పడుతుందని హెచ్చరించారు. రోడ్డు నిర్మాణాన్ని ఉపసంహరించుకోకపోతే రైతులతో కలిసి బీజేపీ ఉద్యమం చేపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న సాకిబండతండా రైతులతో శనివారం బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. తండా వాసుల అభిప్రాయాలు తీసుకోకుండానే భూ సర్వేలు చేయడం, వాటిని స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఉన్న స్థలాలను గుంజుకుంటే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అనుభవం లేదని, పరిపాలన చేయడం రాదని విమర్శించారు. ఓఆర్‌ఆర్ నుంచి ఆర్‌ఆర్‌ఆర్ వరకు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఏముందని, ఓఆర్‌ఆర్ నుంచి ఫోర్త్‌సిటీ వరకు రోడ్డు నిర్మిస్తే సరిపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఇచ్చే పరిహారం నామమాత్రంగా ఉందని, రూ.కోటికి పైగా విలువచేసే భూములకు ఎకరాకు రూ.5,6 లక్షలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణం నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. లేకపోతే రైతుల ఆగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్‌చైర్మన్ దుర్గయ్య, బీజేపీ ఆమనగల్లు, కడ్తాల్ మండలాల అధ్యక్షులు కేకేశ్రీనివాస్, మహేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, నాయకులు నర్సింహ, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అవసరం

కడ్తాల్: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు అధ్యక్షతన పాలకమండలి సభ్యులు, భక్తులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, గ్రామస్తులు హన్మానాయక్, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, జగత్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే మోదీ లక్ష్యం

మంచాల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు మరువ లేనివని బీజేపీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ పాలన కొనసాగుతుందని తెలిపారు. అంబేడ్కర్ జీవిత చరిత్రను భావితరాలు తెలుసుకోవాలని, ఆయన బాటలో పయనించాలని విద్యార్థులకు సూచించారు. దేశ భక్తిని పెంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షుడు బండి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జైపాల్

మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆరోపించారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని, శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వం కపటనాటకం ఆడుతుందని విమర్శించారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, కృష్ణయ్యయాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లచ్చిరామ్‌నాయక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ ఉన్నారు.

అభివృద్ధికి అడ్డంకులు తగదు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కడ్తాల్: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నాయకులు అడ్డంకులు సృష్టించడం సమంజసం కాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రవాణా వ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఔటర్‌రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డులను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించేందుకు నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగానే కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో ఇటీవల సర్వే చేసిందని పేర్కొన్నారు. దీనిని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి.. వ్యతిరేకించడం, సీఎం రేవంత్, ఎమ్మెల్యే కసిరెడ్డిని విమర్శించడం భావ్యం కాదని హితవు పలికారు. ప్రాంత అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, నాయకులు రామకృష్ణ, లక్ష్మయ్య, బోసురవి, రాజేశ్, భరత్, రాంచందర్, జహంగీర్‌అలీ, జహంగీర్‌బాబా, ఇమ్రాన్‌బాబా, యాదయ్య గౌడ్ ఉన్నారు.

ఆదిబట్ల దశదిశ మారుతుంది


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి

మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ పాలకవర్గం నిర్ణయంతో మున్సిపాలిటీ దశదిశ మారుతోందని చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా.. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూ.15 కోట్ల పనులకు తీర్మానం పెట్టగా.. పాలకవర్గం ఆమోదించింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆరు నెలల్లో రూ.60 కోట్ల అభివృద్ధి చేసి చూపించామన్నారు. ప్రజలు, అధికారులు, పాలకవర్గం ఆమోదంతో పనులు చేశామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. చివరి రోజు శనివారం మున్సిపాలిటీ 15 వార్డుల్లో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భూగర్భ డ్రైనేజీలు, సీసీరోడ్లు, తాగునీటి వసతి కోసం నిధులు కేటాయించారు.

ఘనంగా వీడ్కోలు..

పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా.. చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి, కౌన్సిలర్లు మహేందర్, శ్రీనివాస్, అర్చన, మౌనిక, కృష్ణరాజు, నారని మౌనిక, కంతి సంధ్య, హరిదాసుగౌడ్, కోల నగేష్, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్, రేణుక, షఫీ ఉన్నీసాలను కమిషనర్ బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తుర్కయంజాల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ చైర్మన్ సరస్వతిలతో పాటు మేనేజర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాంగం అంటే పుస్తకం కాదు

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్


సభలో మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు

మీర్‌పేట: రాజ్యాంగం అంటే పుస్తకం కాదని, సమాజ హక్కులకు దశా దిశ అని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ అన్నారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మీర్‌పేట జిల్లెలగూడలో నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమానికి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగం ఘన చరిత్ర, విశిష్టతను ప్రజలకు తెలియజేసేందుకు సంవిధాన్ గౌరవ అభియాన్ ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. దేశానికి బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇచ్చిన గొప్ప కానుక రాజ్యాంగం అని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు పలుమార్లు ఖూనీ చేసిందని ఆరోపించారు.

వేణుగోపాలస్వామి ఉత్సవాలకు వేళాయె

- 1 నుంచి 6వరకు బ్రహ్మోత్సవాలు
- 4న స్వామివారి కల్యాణం



మఖ్తా మాధారం వేణుగోపాల స్వామి ఆలయం (ఇన్‌సెట్లో) దేవతా మూర్తులు

కడ్తాల్: భక్తుల కొంగుబంగారమైన శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలం పరిధి మఖ్తా మాధారం గ్రామంలో కొలువైన స్వామివారి ఆలయం ఉత్సవాలకు ముస్తాబవుతోంది. విద్యుత్ దీపాలు, సప్తవర్ణాలతో శోభాయమానంగా రూపుదిద్దుకుంటోంది. ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాల వివరాలను ఆలయ అనువంశిక అర్చక ధర్మకర్త తిరుమల వింజమూరు రామానుజాచార్యులు వివరించారు. 1వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, స్వస్తి వాచనం, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణం. 2న నిత్యవిధి, అధివాస హోమం, ధ్వజారోహణం, బేరిపూజ దేవతాహ్వానం, పల్లకీ సేవ. 3న నిత్య విధి, హోమం అభిషేకం, గరుడవాహన సేవ, మోహినిసేవ. 4న శ్రీవారి కల్యాణోత్సవం, చంద్రప్రభసేవ, రథోత్సవం, అన్నదాన కార్యక్రమం. 5న నిత్యవిధి, అభిషేకం, హోమం, శ్రీవారి అశ్వవాహన సేవ. 6న నిత్యవిధి, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజారోహణం, పుష్పయాగం, సప్తవరణ తదితర సేవలతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఆలయానికి మార్గం..

ఏటా జరిగే ఉత్సవాలకు నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. హైదరాబాద్ నుంచి వచ్చే వారు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి 44 కిలో మీటర్ల దూరంలో ఉన్న కడ్తాల్‌కు చేరుకోవాలి. అక్కడి నుంచి షాద్‌నగర్ వెళ్లే రోడ్డుపై కడ్తాల్ నుంచి 7 కిలో మీటర్ల దూరాన ఉన్న వేణుగోపాల స్వామి ఆలయానికి చేరుకోవచ్చు. నగరం నుంచి శ్రీశైలం రూట్లో ప్రతి ఐదు నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంది.